# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :110 | గురువారం 20 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


## భట్టి బడ్జెట్..
## బడా జూట్ బడ్జెట్..

### :హరీశ్‌రావు



అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ జూటా బడ్జెట్ అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో అబద్ధాలు, అతిశయోక్తులు తప్ప ఏమీ లేవని.. ఎన్నికల ముందు అన్ని చేస్తాం.. అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. ఎన్నికల ముందు ఏం అడిగితే అది ఇస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్‌రెడ్డి బయట, అసెంబ్లీలో అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. బడ్జెట్‌లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణం ఇస్తున్నారని.. రూ.20వేల కోట్లు ఇచ్చినం అంటున్నారన్నారి ఆరోపించారు. గతేడాది వచ్చే ఏడాది లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తం అన్నారని, మొత్తం వర్తిస్తదా అంటే లేదు 5లక్ష వరకే వర్తిస్తది అని జీవో 27 ప్రకారం అని అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారని గుర్తు చేశారు.

2 లో

## ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి..

### సీఎంపై కేటీఆర్ సెటైర్లు



తొండ ముదిరితే ఊసరవెల్లి అయితదని పెద్దలు చెబుతుంటారు.. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈ బడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉంది. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది.

2 లో



# రూ.3.04 లక్షల కోట్లతో బడ్జెట్..

- ప్రజాప్రయోజనాలే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన
- బడ్జెట్ ను ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- శాసన మండలిలో శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ సమర్పణ
- ప్రతిపక్షనేత కేసీఆర్ గైర్హాజర్
- దళితులకు పెద్దపీట
- సంక్షేమ వసతి గృహాల్లో 'కామన్ డైట్' స్కీం
- సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాం
- మహిళలకూ ప్రాధాన్యం ఇచ్చాం...
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- వృద్ధి రేటు 10.1 శాతం స్థూల ఉత్పత్తి రూ.16,12,579 కోట్లు
- తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు



2025-26 వార్షిక బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు 24,439 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1674 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.5734 కోట్ల చొప్పున కేటాయించారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే పూర్తి స్థాయి బడ్జెట్ కావడం విశేషం. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇది మూడో బడ్జెట్ ప్రసంగం. ఈ సందర్భంగా ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారీ తనంతో సాగుతున్న మా ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.

2 లో

## 2వేల ఉద్యోగాలతో మెక్ డొనాల్డ్స్ ఒప్పందం




పలు మల్టీ నేషనల్ కంపెనీల గ్లోబల్ ఆఫీస్ లు హైదరాబాద్ లో ఉన్నాయి. అమెరికాకు చెందిన మెక్ డొనాల్డ్స్ మల్టీ నేషనల్ కంపెనీ తాజాగా తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డిని కలసిన ఆ సంస్థ ప్రతినిధి బృందం ఎంఓయూపై సంతకాలు చేసింది. మెక్ డొనాల్డ్స్ సీఈఓ క్రిస్ కెంప్కె జెన్స్కితోపాటు మరికొంతమంది ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొని మెక్ డొనాల్డ్స్ ప్రతినిధులతో చర్చించారు.

2 లో

## కొత్త మద్యం బ్రాండ్ల దరఖాస్తు గడువు పెంపు..!

- తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్ గడువు ఏప్రిల్ 2 వరకు పొడిగింపు
- ఎక్సైజ్ శాఖ కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతులు జారీ చేయనుంది
- 39 కంపెనీలు టీజీబీసీఎల్‌కు దరఖాస్తు, నాణ్యత ప్రమాణాలు అవసరం
- మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్‌లో ఆలస్యం, దరఖాస్తు గడువు పెంపు
- తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ: నూతన గడువు ప్రకటించిన ఎక్సైజ్ శాఖ



2 లో

## కొత్త పింఛన్లు ఇప్పట్లో లేవ్..

### పెంచేందుకు ఇంకా మూడేండ్ల సమయం: మంత్రి సీతక్క

- కొత్త పింఛన్ దరఖాస్తుల వెబ్‌సైట్ పనిచేస్తలేదు
- గత సర్కార్ ఇచ్చిన పింఛన్లనే కొనసాగిస్తున్నం
- శాసనమండలిలో స్పష్టంచేసిన మంత్రి సీతక్క




వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పింఛన్లను అమలు చేయ డం లేదని శాసనమండలిలో మంత్రి సీతక్క మంగళవారం స్పష్టంచేశారు. గత సర్కారు హయాంలో అమలు చేసిన పింఛన్ విధానాన్నే తమ ప్రభుత్వంలోనూ అమలు చేస్తున్నామని తెలిపారు. తమ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా పిం ఛన్లను పెంచేందుకు ఇంకా మూడేండ్ల వరకు సమయం ఉన్నదన్నారు. అంటే అప్పటి వరకు పాత పింఛన్లే అమలవుతాయని ఆమె చెప్పకనే చెప్పారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ కవిత లేవనెత్తిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చే క్రమంలో మంత్రి సీతక్క ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు.

2 లో

## నేటిమాట

"విజయం మీ సొంతం కావాలంటే, మీరే మీ విజయానికి మార్గదర్శకులు కావాలి."



-సర్ సివి రామన్

## 'సారీ అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది'



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర బడ్జెట్.. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అంటూ మండిపడ్డారు. అంచనాలు భారీగా ఉన్నా, కేటాయింపుల అమల్లో మాత్రం 'సారీ' అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. 'అట్టహాసంగా ప్రకటించిన గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన.అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసింది.

పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఖాతంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపైనుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. మరి 15 నెలలపాటు పాలించిన తర్వాత కూడా 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది.

అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది.ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని తెలంగాణ బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు. 2024-25 బడ్జెట్ లో జీఎస్టీ ఆదాయాన్ని రూ.58,594 కోట్లుగా చూపించారు. కానీ సవరించిన అంచనాల్లో.. రూ.5వేల కోట్లు తగ్గించి.. రూ.53,665 కోట్లుగా వెల్లడించారు.

2 లో

## హైదరాబాద్ వాసులకు శుభవార్త..
## పెరగనున్న మెట్రో స్టేషన్ల సంఖ్య..

హైదరాబాద్‌లో మెట్రో రెండో దశకు అనుమతులు లభించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే.. ప్రస్తుతం ఉన్న మెట్రో విస్తరణకు కీలక అడుగులు పడుతున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం చెక్కులను పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు మొత్తం 500 చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వం.. మొత్తం వీటి కోసం రూ.200 కోట్లకు పైగా పరిహారం అందజేశారు. ఒక్క గజానికి రూ.81 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లిస్తున్నారు. అంతే కాదు.. పూర్తిగా నిర్వాసితులు అయిన వారికి పునరావాస పరిహారం కూడా చెల్లిస్తున్నారు. రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా పనుల వేగం కాస్త నెమ్మదించినా.. విస్తరణ కోసం గుర్తించిన ఆస్తులకు నోటీసులు జారీ చేస్తున్నారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ లిమిటెడ్(HAMRL) సంస్థ 8 నెలల్లో పనులను పూర్తి చేసే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.



2 లో

# 3.04 లక్షల కోట్లతో బడ్జెట్..

**మొదటి పేజీ తరువాయి**

సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి జోడుగుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమయ్యామన్నారు. భారతదేశాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం అమలుచేసే పటిష్ట దేశంగా చూడాలని అంబేద్కర్ నొక్కిచెప్పారన్నారు. రాజ్యాంగ నిర్మాత సూచించిన నైకిత విలువను పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు.

తెలంగాణ బడ్జెట్- రూ.3,04,965 కోట్లు
రెవెన్యూ వ్యయం- రూ.2,26,982 కోట్లు
మూలధన వ్యయం- రూ.36,504 కోట్లు
వ్యవసాయ శాఖ- 24,439 కోట్లు
పశుసంవర్ధక శాఖ- రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ- రూ.5734 కోట్ల
విద్యారంగం- రూ.23,108 కోట్లు
కార్మిక శాఖ- రూ.900 కోట్లు
పంచాయతీరాజ్- రూ.31,605 కోట్లు
మహిళా శిశుసంక్షేమ శాఖ- రూ.2,862 కోట్లు
ఎస్సీ సంక్షేమం- రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం- రూ.11,405 కోట్లు
మైనారిటీ సంక్షేమం- రూ.3,591 కోట్లు
ఐటీ శాఖ- రూ.7,704 కోట్లు
వైద్య ఆరోగ్యశాఖ- రూ.12,393 కోట్లు
విద్యుత్ శాఖ- రూ.21,221 కోట్లు
హెచ్ సిటీ డెవలప్మెంట్- రూ.150 కోట్లు
మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ- రూ.17,677 కోట్లు
నీటి పారుదల శాఖ- రూ.23,373 కోట్లు
రోడ్లు భవనాల శాఖ- రూ.5,907 కోట్లు
పర్యాటకశాఖ- రూ.775 కోట్లు
క్రీడా శాఖ- రూ.465 కోట్లు
ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్మెంట్- రూ.1,023 కోట్లు
దేవాదాయశాఖ- రూ.190 కోట్లు
హోంశాఖ- రూ.10,188 కోట్లు

# స్మితా సబర్వాల్‌కు నోటీసులు



సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇటీవల వర్సిటీలో జరిగిన ఆడిట్‌లో వర్సిటీ నుంచి వాహన అద్దె చెల్లింపులపై ఆడిట్‌శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. సీఎంవో అడిషనల్ సెక్రటరీ హోదాలో స్మితా సబర్వాల్ 2016 నుంచి 2024 వరకు 90నెలలకుగానూ రూ.61 లక్ష లు వాహన అద్దె కింద తీసుకున్నారు. వర్సిటీ ఆడిటింగ్‌లో ఈ విషయం వెలుగులోకి రావడంతో తిరిగి అవి రాబట్టేందుకు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ విషయంపై వర్సిటీ వర్గాలను వివరణ కోరగా.. మరో రెండురోజుల్లో న్యాయనిపుణుల సలహా మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కొత్త పింఛన్లు ఇప్పట్లో లేవ్.. పెంచేందుకు ఇంకా మూడేండ్ల సమయం: మంత్రి సీతక్క

వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పింఛన్లను అమలు చేయ డం లేదని శాసనమండలిలో మంత్రి సీతక్క మంగళవారం స్పష్టంచేశారు. గత సర్కారు హయాంలో అమలు చేసిన పింఛన్ విధానాన్నే తమ ప్రభుత్వంలోనూ అమలు చేస్తున్నామని తెలిపారు. తమ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా పిం ఛన్లను పెంచేందుకు ఇంకా మూడేండ్ల వరకు సమయం ఉన్నదన్నారు. అంటే అప్పటి వరకు పాత పింఛన్లే అమలవుతాయని ఆమె చెప్పకనే చెప్పారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ కవిత లేవనెత్తిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చే క్రమంలో మంత్రి సీతక్క ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశా రు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే కార్యక్రమం ఇంకా ప్రారంభం కాలేదని, వెబ్‌సైట్ సరిగా పని చేయడం లేదని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల మేరకు కలెక్టర్ల విచక్షణ ప్రకారం మానవీయ కోణంలో వృద్ధులు, దివ్యాంగులకు కలిపి కొత్తగా 45 వేల మందిని పింఛన్ల జాబితాలో చేర్చినట్టు తెలిపారు. దివ్యాంగులకు రూ.6 వేలు ఎప్పటి నుంచి ఇస్తారు? అన్న ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వకుండా మంత్రి దాటవేసే ప్రయత్నం చేశారు.

మిషన్ భగీరథ కొనసాగుతున్నది

బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పథకం పేరిటే ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు మంచి నీటిని సరఫరా చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ, గిరిజన ప్రాంతాలతో పాటు తండాల్లోనూ తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడిందని, ఆయా ప్రాంతాలో ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. అయితే మంచినీటి కనెక్షన్లు సరిగా లేక పోవడం వంటి ఇతర కారణాలతో మంచినీటి లభ్యత కొరవడిందని తెలిపారు.

# హైదరాబాద్ వాసులకు శుభవార్త.. పెరగనున్న మెట్రో స్టేషన్ల సంఖ్య..

**మొదటి పేజీ తరువాయి**

మెట్రో రెండో దశలో భాగంగా ఐదు లైన్లను రానున్న నాలుగేళ్లల్లో పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగానే మొదట పాతబస్తీలో పనులను మొదలుపెట్టారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించిన వెంటనే ప్రధాన పనులను చేపట్టేందుకు ఆస్తుల సేకరణ, విస్తరణపై దృష్టి పెట్టనున్నారు. రెండో దశలో నిర్మించబోయే 76.4 కిలో మీటర్ల మార్గంలో.. ఎంజీబీఎస్ నుంచి చంద్రయాణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల వరకు మెట్రో నిర్మించనున్నారు. దీనికి పరిహారం డబ్బులు కాకుండా.. రూ.2,714 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేస్తున్నారు. ఆస్తుల సేకరణకు సుమారు రూ.1000 కోట్ల ఖర్చు అయ్యే అవకాశం ఉంది.

ఈ మార్గంలో మొత్తం 11 వందల ఆస్తులను అధికారులు గుర్తించగా.. వీటిలో 980 నిర్మాణాలను తొలగించాల్సి వస్తోంది. వీరిలో ఇప్పటి వరకు 400 నిర్మాణాల యజమానులకు నోటీసులు కూడా జారీ చేశారు. దీనిలో 325 మంది నుంచి ఆమోదం లభించింది. వీటిలో 80 ఆస్తులను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. 39 నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు.. మరో 41 నిర్మాణాలకు కూల్చివేతల పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ మార్గంలోని మెట్రో విస్తరణలో భాగంగా.. మతపరమైన కట్టడాలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. కేవలం నివాసాలు, దుకాణాలు మాత్రమే తొలగిస్తున్నారు.

అయితే రెండో దశ మెట్రోకు స్టేషన్ల సంఖ్యను పెంచే అవకాశం ఉంది. ఇప్పటికే ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ మధ్య రెండవ దశలో ప్రతిపాదిత మెట్రో రైలు విస్తరణలో చింతల్ కుంట, వనస్థలిపురం, ఆటోనగర్, లెక్చరర్స్ కాలనీ, RTC కాలనీ, హయత్ నగర్ స్టేషన్లు ఉండాలని ఇటీవలే అధికారులు ప్రతిపాదించారు. పాతబస్తీ వరకు వచ్చే మెట్రో మార్గంలో కూడా మెట్రో స్టేషన్లు పెరిగే అవకాశం ఉంది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. పార్కింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించనున్నారు

# భట్టి బడ్జెట్.. బడా జూట్ బడ్జెట్.. : హరీశ్‌రావు

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ జూటా బడ్జెట్ అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో అబద్ధాలు, అతిశయోక్తులు తప్ప ఏమీ లేవని.. ఎన్నికల ముందు అన్ని చేస్తాం.. అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. ఎన్నికల ముందు ఏం అడిగితే అది ఇస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్‌రెడ్డి బయట, అసెంబ్లీలో అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. బడ్జెట్‌లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణం ఇస్తున్నారని.. రూ.20వేల కోట్లు ఇచ్చినం అంటున్నారన్నారి ఆరోపించారు. గతేడాది వచ్చే ఏడాది లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తం అన్నారని, మొత్తం వర్తిస్తదా అంటే లేదు 5లక్ష వరకే వర్తిస్తది అని జీవో 27 ప్రకారం అని అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారని గుర్తు చేశారు.

5లక్షల వరకే వడ్డీ లేని రుణం, మిగతా రూ.15లక్షలకు మహిళలే వడ్డీలు కడుతున్నారన్నారు. మొత్తం డబ్బుకు వడ్డీ లేని రుణం ఇస్తే మీరు చెబుతున్నది నిజమన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలందరినీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు రూ.75 ఇస్తున్నం అంటున్నారని.. గత బడ్జెట్‌లోనూ ఇదే చెప్పారని.. మక్కీకి మక్కీ కాపీ కొట్టారన్నారు. ఈ ప్రభుత్వం నిజంగా ఇస్తున్నదని.. అది రూ.50 మాత్రమేనన్నారు. రూ.75 ఇచ్చినట్లు రెండు బడ్జెట్లలో చెప్పుకున్నారన్నారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని బడ్జెట్‌లో చెప్పారని.. ఈ విషయంలో తాను చాలెంజ్ చేస్తున్నారని.. బీఆర్ఎస్ ప్రభుత్వం 6.47లక్షల కార్డులు ఇచ్చిందని తెలిపారు. అరచేతిలో వైకుంఠం, ఆద్యాంతం అబద్దాలేనని.. 72 పేజీల భట్టి ప్రసంగం గురించి చెప్పాలంటే బడ్జెట్‌లో రెండు పేజీలు పెరిగింది తప్ప, పేదల సంక్షేమం పెరగలేదన్నారు. ఎన్నికల ముందు, అధికారంలోకి వచ్చాక కూడా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

సోనియాగాంధీతో ప్రజలకు ఉత్తరం రాయించారని.. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని.. ఈ బడ్జెట్‌లో అయినా అమలు చేస్తారని ప్రజలు ఆశగా చూశారన్నారు. మహాలక్ష్మి ఊసేలేదని.. రూ.2500 లేదు కానీ.. రూ.2500కోట్లు అందాల పోటీల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించారని విమర్శించారు. చేయూత కింద రూ.4వేల పెన్షన్ అని చెప్పారని.. అదీ గతిలేదన్నారు. వృద్ధులు, గీత, చేనేత, ఎయిడ్స్ పేషెంట్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. కొత్త పింఛన్ ఇయ్యలేదని.. ఉన్న పింఛన్ రెండు నెలలు ఎగ్గొట్టారన్నారు. పింఛన్లలో కోత పెట్టారన్నారు. రుణమాఫీ అయినోళ్లు తక్కువ.. కానోళ్లు ఎక్కువ ఉన్నారన్నారు. రుణమాఫీ అయిపోయినట్లు చేస్తున్నారన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో రూ.2లక్షల్లోపు ఉన్న 10,150 మందికి రుణమాఫీ కాలేదని.. ఎక్కడైనా ఈ విషయంలో తాను చర్చకు సిద్ధమేనన్నారు. రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేశారన్నారు. కల్యాణలక్ష్మిలో తులం బంగారం కేటాయింపు లేవన్నారు.

గత బడ్జెట్‌లో ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అన్నారని.. ఈ ఏడాది పన్నెండు పూర్తి చేస్తం అన్నారన్నారు. ఒక్క ప్రాజెక్టు పూర్తయితే.. దాని పేరు చెప్పాలన్నారు. బడ్జెట్ అన్ రియలిస్టిక్‌గా ఉందని.. బడ్జెట్ ప్రసంగం మక్కీకి మక్కీ ఉండడం సిగ్గుచేటన్నారు. ఉత్తర భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని.. దక్షిణ భాగానికి డీపీఆర్ చేస్తున్నామని మళ్లా పాత బడ్జెట్‌లోని అంశమే చెప్పారన్నారు. పని ముంగటికి పోయింది లేదని.. రూపాయి ఇచ్చింది లేదు.. ఎకరం సేకరించింది లేదంటూ విమర్శలు గుర్పించారు. జీఎస్డీపీ గ్రోత్ రేటు 12.9శాతం ఉంటే.. కాంగ్రెస్ పాలనలో 10.1 శాతం అన్నారని.. 2.8శాతం ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో పాలనలో 12.4శాతం ఉంటే.. కాంగ్రెస్ పాలనలో 9.6శాతం ఉందని.. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అప్పులు అప్పులు అంటుడని.. బడ్జెట్ పుస్తకాలు చూస్తే రెవెన్యూ సర్ ప్లస్ సేట్ అని చెబుతుందన్నారు. గతేడాది రూ.5888 కోట్ల రెవెన్యూ మిగిలి ఉంది.

ఈ బడ్జెట్ లో 2738 కోట్ల సర్ ప్లస్ ఉంటదని ప్రతిపాదించారని.. సర్ ప్లస్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించారని.. మీ ఆలోచన విధానం వల్ల దివాలా తీసిందన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చుతున్నాడని.. పుస్తెల తాళ్లు తెంచుతున్నడని మండిపడ్డారు. ఈ ఏడాది ఎక్సైజ్ ద్వారా రూ.50వేల కోట్ల రాబడి ఆశిస్తున్నాడని.. బీఆర్ఎస్ హయాం కంటే రూ.12 నుంచి రూ.13వేల కోట్లు ఎక్కువ అని తెలిపారు. రూ.7వేల కోట్లు ఎక్కువ పెట్టానరని గత బడ్జెట్‌లో ప్రశ్నిస్తే లేదు లేదు అన్నారని.. కానీ మద్యం ధరలు విపరీతంగా పెంచారని ధ్వజమెత్తారు. తాగుబోతుల తెలంగాణగా మార్చుతున్నారన్నారు. సీఎస్ఎస్ ద్వారా కేంద్రం నుంచి 15,729 కోట్లు వస్తయని బడ్జెట్‌లో పెట్టారని.. 2023-24లో వచ్చింది రూ.5,966 కోట్లు మాత్రమేనన్నారు. కేంద్రం నరేగా కోసం గతేడాది రూ.86వేల కోట్లు పెట్టిందని.. ఇప్పుడు కూడా అంతే పెట్టిందన్నారు. కానీ, గతేడాది రూ.2600 కోట్లు.. ఇప్పుడు రూ.3వేలకోట్లు ఎలా వస్తాయని బడ్జెట్‌లో పెట్టారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కోటి మంది కూలీలు ఉంటారని.. కోటి మంది కూలీలకు రూ.12వేలు ఎంత కావాలె? నిజానికి 50వేల మందికి కూడా ఇవ్వలేదన్నారు.

# 2వేల ఉద్యోగాలతో మెక్ డొనాల్డ్స్ ఒప్పందం

పలు మల్టీ నేషనల్ కంపెనీల గ్లోబల్ ఆఫీస్ లు హైదరాబాద్ లో ఉన్నాయి. అమెరికాకు చెందిన మెక్ డొనాల్డ్స్ మల్టీ నేషనల్ కంపెనీ తాజాగా తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డిని కలసిన ఆ సంస్థ ప్రతినిధి బృందం ఎంఓయూపై సంతకాలు చేసింది. మెక్ డొనాల్డ్స్ సీఈఓ క్రిస్ కెంప్కె జెన్స్కీతోపాటు మరికొంతమంది ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొని మెక్ డొనాల్డ్స ప్రతినిధులతో చర్చించారు.

2వేల ఉద్యోగాలు..

మెక్ డొనాల్డ్స్ కంపెనీ హైదరాబాద్ లో గ్లోబల్ ఇండియా ఆఫీస్ ని ప్రారంభించబోతోంది. ఈ ఆఫీస్ ప్రారంభిస్తే దాదాపు 2వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది. సంస్థ విస్తరణలో భాగంగా ఈ ఆఫీస్ ఏర్పాటు కాబోతోంది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 38 మెక్ డొనాల్డ్స్ అవుట్ లెట్లు ఉన్నాయి. ప్రతి ఏడాదీ వీటి సంఖ్య పెరుగుతోంది. ఏడాదికి 3 లేదా 4 కొత్త అవుట్ లెట్లను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా గ్లోబల్ ఇండియా ఆఫీస్ ఏర్పాటు చేస్తోంది.

సీఎం రేవంత్ సంతోషం..

మెక్ డొనాల్డ్స్ సంస్థ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటుకి ముందుకు రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రానికి రావాలంటూ ఇప్పటికే పలువురు పోటీ పడుతున్నారని, కానీ మెక్ డొనాల్డ్స్ సంస్థ మాత్రం తెలంగాణను ఎంపిక చేసుకోవడం గర్వంగా ఉందన్నారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం తరపున వారికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఘనత..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 15 నెలల్లో నైపుణ్య అభివృద్ధికోసం పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఆ కార్యక్రమ వివరాలను సీఎం వారికి వివరించారు. ఈ సంస్థకు అవసరమైన ఉద్యోగులను నియమించుకునే విషయంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ సేవలు వినియోగించుకోవాలని కోరారు రేవంత్ రెడ్డి. ఈ యూనివర్శిటీని పలు సంస్థలు స్కిల్ జోన్ గా ఉపయోగించుకుంటున్నాయని చెప్పారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారిని మెక్ డొనాల్డ్స్.. గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, ఇతర ప్రాంతాలు, విదేశాల్లోని ఆ సంస్థ ఆఫీసుల్లో కూడా ఉద్యోగాలివ్వాలని కోరారు.

రైతులకు కూడా ఉపయోగం..

మెక్ డొనాల్డ్స్ సంస్థ గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నా.. ఆ సంస్థకు కావాల్సిన వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో కూడా తెలంగాణను పరిగణలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మెక్ డొనాల్డ్స్ సంస్థకు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా ఒప్పందాలు కుదుర్చుకోవాలన్నారు. దీని ద్వారా తెలంగాణ రైతాంగానికి మేలు కలుగుతుందని, వారి ఆదాయం పెరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పాటు లభిస్తుందని చెప్పారు.

# ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి.. సీఎంపై కేటీఆర్ సెటైర్లు

తొండ ముదిరితే ఊసరవెల్లి అయితదని పెద్దలు చెబుతుంటారు.. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈ బడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉంది. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటుక పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.

# కొత్త మద్యం బ్రాండ్ల దరఖాస్తు గడువు పెంపు..!

రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నది. నియంత్రిత మద్యం మార్కెట్‌లో ప్రభుత్వం కొత్త బ్రాండ్ల ప్రవేశానికి అనుమతులు జారీ చేస్తున్నది. ఈ క్రమంలో ఎక్సైజ్ శాఖ ఇప్పటికే కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. మొదట నూతన బ్రాండల్లకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించేందుకు మార్చి 15 వరకు గడువు ఇవ్వగా.. తాజాగా గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగించింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరి కిరణ్ ప్రకటన విడుదల చేశారు.

ఇక రాష్ట్రంలో తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీరు కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా.. టీజీబీసీఎల్‌కు 39 కంపెనీలు దరఖాస్తులు చేసుకున్నాయి. టీజీబీసీఎల్‌లో రిజిస్టర్ కాని కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపుతున్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా.. మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవనే నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తుతో జత పరచాలని టీజీబీసీఎల్ స్పష్టం చేసింది. టీజీబీసీఎల్ కోరిన విధంగా సర్టిఫికెట్లను జతచేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని.. ఈ క్రమంలో దరఖాస్తు గడువును పెంచాలని పలు కంపెనీలు కోరాయి. ఈ క్రమంలో దరఖాస్తు గడువును ఏప్రిల్ 2 వరకు పెంచినట్లు హరి కిరణ్ పేర్కొన్నారు.

# 'సారీ అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది'

**మొదటి పేజీ తరువాయి**

అంటే దాదాపు 8.5% శాతం జీఎస్టీ వసూళ్లు తగ్గాయి. దీనికి కారణాలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. 2025-26 సంవత్సరానికి గానూ రూ.59,704 కోట్ల జీఎస్టీ వసూళ్లు ఉంటాయని బడ్జెట్లో పేర్కొన్నారు. ఇందులో లెక్కలు పెంచి ఎంత రాశారో అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను మించి అత్యుత్సాహంతో లెక్కలను ప్రకటించింది. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని పెంచి దాని ద్వారా ఆదాయం పెంచుకోవడంపైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టడం దురదృష్టకరం.

2024-25లో ఎక్సైజ్ టాక్స్ ద్వారా రూ.25,617 కోట్ల అంచనాలు ప్రకటించిన సర్కారుకు.. ఈసారి బడ్జెట్‌లో.. రూ.27,623 కోట్ల ఆదాయాన్ని ఎక్సైజ్ ద్వారా రావొచ్చని అంచనా వేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను మద్యానికి బానిసలు చేసి ప్రజల ఆర్థిక వనరులను కొల్లగొట్టాలనేది కాంగ్రెస్ సర్కారు ఆలోచన స్పష్టంగా కనబడుతోంది.

ఇలా ప్రతిచోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12% ఎక్కువగా చూపిస్తున్నారు. రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను ఇలా ప్రతి వర్గాన్ని అత్యంత దారుణంగా మోసం చేస్తూనే ఉన్నారు. నిరుద్యోగ భృతి గురించి మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా పేరుకైనా లేదు. గత బడ్జెట్‌లో 60వేల కోట్ల అప్పులు తీసుకుంటామని చెప్పి.. లక్షన్నర కోట్ల అప్పులు తీసుకున్నారు. (స్పెషల్ పర్పస్ వెహికల్స్ పేరుతో తీసుకున్న రుణాలు కలుపుకుని) ఇప్పుడు 74 వేల కోట్లు అని చెప్పారు. అంటే ఇది 2.25 లక్షల కోట్లు దాటిపోతుంది.

అప్పుల విషయంలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును తలదన్నేలా.. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. వ్యవసాయానికి 72,659 కోట్లు అని గత బడ్జెట్లో చెప్పారు. అందులోనే రైతు రుణమాఫీ యాడ్ చేశారు. కనీసం ఆ రుణమాఫీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. ఈసారి రుణమాఫీ ఊసు లేకుండానే.. వ్యవసాయ రంగానికి రూ.24,439 కోట్లు కేటాయించారు. ఏ ఆకాంక్షలతోనైతే రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారో.. వారి ఆకాంక్షలను తుంగలో తొక్కారు. కౌలు రైతులు, రైతు కూలీల సంగతి మరీ దారుణం. కౌలురైతులకు ఎకరానికి రూ.15వేలు, రైతు కూలీలకు ఎకరానికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ తెలంగాణలో ఇంతవరకు ఏ ఒక్క రైతు కూలీకి, ఏ ఒక్క కౌలు రైతుకు.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. చెప్పింది చేయకుండా.. చేయనిది చేసినట్లు చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు.

విద్యారంగానికి 2025-26 బడ్జెట్‌లో కేవలం.. 7.5% నిధులే (రూ.23,108 కోట్లు) కేటాయించారు. కానీ ఎన్నికల మేనిఫెస్టోలో.. 15% నిధులు విద్యారంగానికి ఖర్చుచేస్తామనే హామీని అసెంబ్లీ సాక్షిగా తుంగలో తొక్కారు.ఇది తెలంగాణ విద్యార్థులను నిట్టనిలువునా మోసం చేయడమే. ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్యాభరోసా కార్డు ఎక్కడకు పోయిందో బడ్జెట్ లో చెప్పలేదు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధుల్లోనూ కేటాయింపులు సగానికిపైగా తగ్గాయి. హామీల్లో అన్నిరకాల పింఛన్లను రూ.4వేలకు పెంచి ఇస్తామని చెప్పి ఇంతవరకు కనీస పింఛన్లు కూడా ఇవ్వడం లేదు. ఈసారి కూడా వీటిపై ఊసులేదు. ఇది చాలా దారుణం.


రాష్ట్రంలో వైద్యం పడకేసింది. కనీస వసతుల్లేక గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినా వైద్యరంగానికి బడ్జెట్ పెంచలేదు. ఇది పేదలకు కనీస వైద్యం అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడటంగానే భావించాలి. సమగ్ర సర్వే పేరిట.. బీసీల సంఖ్యను తగ్గించిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్ లోనూ వారిని నిట్టనిలువునా మోసం చేసింది. ఏడాదికి 20వేల కోట్లతో ఐదేళ్లలో లక్షకోట్లు ఇస్తామని చెప్పినా.. అమలులో అతీగతీ లేదు.

వివిధ కార్పొరేషన్లకు కూడా నిధులను విడుదల చేయకుండా.. వాటిని పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్లు మార్చారు. మొత్తం 3 లక్షల 4 వేల కోట్ల బడ్జెట్‌లో..2.26 లక్షల కోట్ల బడ్జెట్ (74%) ఖర్చుగా.. (వేతనాలు, సబ్సిడీలు, ఇతర ఖర్చులు) కేవలం రూ.36,504 కోట్లు (12%) మూలధన వ్యయంగా (మౌలికవసతులు, ఉద్యోగాలు, దీర్ఘకాల అభివృద్ధి ప్రాజెక్టుల మీద) ఖర్చు చేస్తున్నారు. ఈ బడ్జెట్లో రాష్ట్రప్రభుత్వం 12% మాత్రమే అభివృద్ధికి కేటాయించడం శోచనీయం.

రాష్ట్ర అభివృద్ధి కుంటుపడితే, రాష్ట్ర ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే రాష్ట్రం నష్టపోతోంది. దీని ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి. రాష్ట్ర అభివృద్ధికి ఆగిపోతోంది. గత బడ్జెట్ లో రెవెన్యూ అంచనాలకు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులకు ఏమాత్రం సంబంధం లేదని బడ్జెట్ నిరూపించింది. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయకుండా తప్పించుకుటోంది. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన ఈ బడ్జెట్ ను బీజేపీ పూర్తిగా ఖండిస్తోంది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మోత్కూర్ సుందరయ్య కాలనీలో
# నాసిరకం డ్రైనేజీ నిర్మాణం





మోత్కూర్ 19మార్చ్ (క్రాంతి న్యూస్ )

మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో భారీ అక్రమాలు వెలుగుచూశాయి. కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులను నిర్వహిస్తూ, ఇసుకకు బదులుగా డస్ట్, కంకర కలిపి మోరిని నిర్మిస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. కాంట్రాక్టర్ పనితీరును నిలదీసిన కాలనీవాసులకు అతను నిర్లక్ష్యంగా స్పందించాడు. క్వాలిటీ కంట్రోలర్ వారు వచ్చి పరిశీలిస్తారు, మీకు ఏంటని అంటూ సమాధానం ఇచ్చాడు. పనుల్లో నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తీరును నిరసించిన కాలనీవాసులు, తక్షణమే కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త కాంట్రాక్టర్ ద్వారా నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. ప్రజాధనం వృథా కాకుండా చూడాలని, నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ అభివృద్ధి అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయంలో అధికారుల చర్యలు ఏంటో, కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

## నేతన్నకు రాష్ట్ర బడ్జెట్లో మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్
# వాగ్దానాలను గాలికి వదిలేసిన ప్రభుత్వం

**: చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు**



మోత్కూర్ 19మార్చ్ (క్రాంతి న్యూస్)చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల ఉపాధి, సంక్షేమ పథకాల అమలుకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 2000 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉండగా, కేవలం రూ. 371 కోట్లు మాత్రమే మంజూరు చేయడం ద్వారా చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్‌లో బుధవారం పత్రికా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులందరికీ ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపయోగించే వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారా తయారు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత తమ వాగ్దానాలను గాలికి వదిలేసిన ప్రభుత్వం, కార్మికులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. చేనేత కార్మికులకు నేతన్న బీమా, నేతన్న భరోసా, నేతన్న పొదుపు పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పిన ప్రభుత్వం, సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ, లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే కుట్ర చేసిందని ఆరోపించారు. వాస్తవానికి చేనేత పరిశ్రమ అభివృద్ధి, కార్మిక సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం రూ. 2000 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉండగా, కేవలం రూ. 371 కోట్లు మాత్రమే మంజూరు చేయడం దారుణమని గుండు వెంకటనర్సు మండిపడ్డారు. బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను వాస్తవంగా అమలు చేయకుండా కేవలం ప్రకటనలతో మభ్యపెట్టడం మోసం చేయడమేనని ఆరోపించారు.

**శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో**

# అగ్నిగుండాలు మహోత్సవం



మోత్కూర్ 19మార్చ్(క్రాంతి న్యూస్)మోత్కూర్ పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠాత్మక అగ్నిగుండాలు మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించనున్నారు. బుధవారం (19-03-2025) రాత్రి 10:00 గంటలకు స్వామివారి శేషవాహనం ఊరేగింపుతో ఈ మహోత్సవం ఆరంభం కానుంది. ఆలయ ప్రాంగణం నుండి ప్రారంభమై స్వామివారి ఊరేగింపు, పాత బస్టాండ్, సెంటన్స్ గల్లీ, అన్నెపు వాడ, అంబేడ్కర్ చౌరస్తా, రిజిస్ట్రేషన్ ఆఫీస్, సాయిబాబా కాలనీ, సినిమా టాకీస్, పాత పెట్రోల్ బంక్, పోతాయిగడ్డ, అంగడి బజార్, పాత ఆంజనేయ స్వామి గుడి, మున్సిపల్ ఆఫీస్, చెరువుకట్ట మీదుగా తిరిగి ఆలయానికి చేరుకోనుంది.ఈ మహోత్సవం సందర్భంగా గురువారం (20-03-2025) తెల్లవారు జామున 5:50 గంటలకు భక్తుల నడకతో అగ్నిగుండాల కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పవిత్రమైన వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్రు గౌడ్ తెలిపారు. మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని వారు విజ్ఞప్తి చేసారు.

## విద్యార్థులకు పెన్నులు, కంపాస్ బాక్సుల పంపిణీ



మోత్కూర్ 19మార్చ్ (క్రాంతి న్యూస్)పల్లెర్ల కళ్యాణి వెంకన్న గుప్త దంపతుల ఆధ్వర్యంలో మోత్కూర్ జడ్పిహెచ్ఎస్ లో పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, కంపాస్ బాక్సులు పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు తోడ్పాటుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ 10,116, రూ.5,116, రూ. 2,116 నగదు బహుమతులు అందిస్తానని ప్రకటించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి విజయాలు సాధించాలని, వారి భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని వారు ఆకాంక్షించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సహాయాలు విద్యార్థులకు ఎంతో ప్రేరణ కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అరవిందరాయుడు, అంజయ్య, రాంప్రసాద్, బయ్యని రాజు, అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



మోత్కూర్ 19మార్చ్ (క్రాంతి న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం BC కులగణన, 42% రిజర్వేషన్, మాదిగల వర్గీకరణ, యువ వికాసం ద్వారా ?3 లక్షల రుణాల బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా, మోత్కూరులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్ నేతృత్వంలో అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ, ఈ నిర్ణయం బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను కల్పిస్తుందన్నారు. గత ప్రభుత్వం వారిని ఓటు బ్యాంకుగా చూసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మలిపెద్ది మల్లారెడ్డి, రాచకొండ బాలరాజు, మందుల సురేష్, అన్నెపు పద్మ, సుంకిషాల అనిల్, బయ్యని రాజు, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, పొడిచెడు మధు, భాగవంత్, రాంపక రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అస్తవ్యస్థంగా గ్రామ పంచాయితీ పాలన

**-గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి**

**-స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు?**




మోత్కూర్ 19మార్చ్ (క్రాంతి న్యూస్ )సర్పంచ్ ల పాలన ముగిసి సంవత్సరం గడచినప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో సమస్యలు పేరుకు పోయాయని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బుధవారం రోజున సిపిఎం పార్టీ పోరుబాటలో భాగంగా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రత్యేక అధికారి “కీర్తి”గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఎస్సీ కాలనీ అనుకోని ఉన్న బృందావన్ కాల్వ చెత్త కంప చెట్లతో ప్లాస్టిక్ వ్యర్థాలతో కూరుకు పోయిందని, గ్రామంలోని రైతు వేదికలో నీటి వసతి, వాష్ రూమ్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, వృద్ధులు, వికలాంగులు, కొత్త పెంక్షన్ కోసం ఎదిరిచుస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య,అన్నవరం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# నిర్బంధాలతో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ఎట్లా అవుతుంది

**-రాంపాక నాగయ్య సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మోత్కూర్19మార్చ్(క్రాంతి న్యూస్ ): శాంతియుతంగా గాంధేయ మార్గంలో వినతి పత్రం మంత్రులకు ఇచ్చి వద్దామని వెళ్లిన సర్పంచులను వారికి రావలసిన బిల్లుల విడుదలకి సహకరించకుండా పోలీసులను పిలిపించి కనీసం గేటు కూడా తాకనివ్వకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించి అవమానించడం ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ఎలా అవుతుంది అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముందస్తుగానే అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం ఇది ప్రజాస్వామ్య విరుద్ధం.

సర్పంచులు తమ పదవి కాలం ఐదు సంవత్సరాలు ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రోసిడింగుల ప్రకారం పనులు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సిసి రోడ్లు డ్రైనేజీలు పార్కులు అంగన్వాడీలు గ్రామపంచాయతీ భవనాలు స్మశానవాటికలు డంపింగ్ యార్డులు క్రీడా ప్రాంగణాలు మరుగుదొడ్లు ప్రతి గల్లి గల్లి కి వీధిలైట్లు మహనీయుల దినోత్సవాలు దశాబ్ది ఉత్సవాలు ఐదు దశల పల్లె ప్రగతి పనులు ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ట్యాంకర్ కొనుగోలు చేసి గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి పల్లెలను పరిశుభ్రంగా పోటీపడి అభివృద్ధి చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇచ్చే 20 అవార్డులలో 19 అవార్డులు తెలంగాణ సర్పంచులు గెలుచుకున్నారు

ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి గారు సర్పంచుల బిల్లుల కొరకు ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేసినారు మరి ఈరోజు ప్రభుత్వం మారింది ముఖ్యమంత్రి మారారు ముఖ్యమంత్రి సీట్లో కూర్చున్న రేవంత్ రెడ్డి గారు అధికారులకు రాగానే సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి ఏనాడు మాట్లాడలేదు ఇది చాలా బాధాకరం ఇది ద్వందనీతి లాగా ఉంది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారుల్లోకి రాగానే ఇంకోలాగా డ్రామా లాగా అనిపిస్తుంది ఎందుకంటే అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా ఒక్క రూపాయి కూడా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు చెల్లించకపోవడం వలన గ్రామాలలో ఇన్చార్జ్ సర్పంచులు (అధికారులు) పంచాయితీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధి అవసరాల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడటం జరుగుతుంది రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులతో పాటు మీరు అధికారంలోకి వచ్చిన 16 నెలల నుండి రావలసిన బకాయి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఏపీలో వరుసగా ప్రభుత్వ పథకాల అమలు

**-శాసనమండలిలో మరో పథకంపై ప్రశ్నలు**

**-మంత్రి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేశారు**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఏప్రిల్, మే నెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఎన్నికల్లో ఇచ్చిన మరో పథకం కూడా ఇప్పుడు తెరపైకి వచ్చింది. గతేడాది ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఎంతమందికి ఇస్తున్నారని శాసనమండలిలో ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు. గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని.. 2014-2019లో ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. ఇప్పుడు మరోసారి నిరుద్యోగ భృతిపై హామీ ఇచ్చి మరోసారి మాట తప్పారన్నారు.

ఎమ్మెల్సీ మాధవరావు నిరుద్యోగ భృతి అడిగిన ప్రశ్నకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం చెప్పారు. తమ ప్రభుత్వం పారిశ్రామికీకరణ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేలా ముందుగా చర్యలు తీసుకుంటుందని.. ఆ దిశగా చర్యలు ప్రారంభించిందన్నారు. ఉద్యోగం, ఉపాధి కల్పించలేనివారికి ప్రభుత్వం నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

ఏపీ ప్రభుత్వం గతేడాది వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగ వేద పండితులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగ వేద పండితులు ఈ భృతిని అందిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దరఖాస్తుల్ని కూడా ఆహ్వానించారు. అయితే ఆ తర్వాత ఈ అంశంపై క్లారిటీ లేదు.. ఆ దరఖాస్తుల అంశంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంది అనేది కూడా తెలియదు.

అయితే వాస్తవానికి గతేడాది ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు నిరుద్యోగ భృతిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. ఒకవేళ ఉద్యోగం రాకపోతే, ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి ఒక్కరికీ నెలకు రూ.3 వేల భృతి ఇస్తామని ప్రకటించారు. ఈ పథకం అమలుపై వైఎస్సార్‌సీపీ ప్రశ్నించగా.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ క్లారిటీ ఇచ్చారు.

# ఏపీలో ఎండల తీవ్రత

**-ఏకంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు**

**-ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు**




ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి.. వేడిగాలుల దెబ్బకు జనాలు అల్లాడిపోతున్నారు. ఇవాళ శ్రీకాకుళం-15, విజయనగరం-20, పార్వతీపురం మన్యం-14, అల్లూరి సీతారామరాజు-2, కాకినాడ-3, తూర్పుగోదావరి-5 మండలాల్లో (59) వేడిగాలుల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. బుధవారం నంద్యాల జిల్లా చాగలమర్రిలో 42.3 డిగ్రీలు, కడప జిల్లా అట్లూరు, ఖాజీపేటలో 41.2 డిగ్రీలు, ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 40.7 డిగ్రీలు, కర్నూలులో 40.6 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా కంబాలకుంట 40.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

దేశంలోని పలు రాష్ట్రాల్లో సూర్యుడి భగభగలు కనిపిస్తున్నాయి. పలు నగరాల్లో వేడిగాలులు వీస్తున్నాయి. ఒడిశాలోని బౌధ్‌లో దేశంలోనే అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒడిశాలోని బార్‌గడ్‌లో 42 ఢిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైంది.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు మూడవ స్థానంలో గరిష్ట ఉష్ణోగ్రత 41.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. మార్చి 25-31 మధ్య దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటవచ్చని వాతావరణశాఖ అంచనా వేస్తున్నారు.

మార్చిలోనే ఎండలు మండిపోతున్నాయి.. మార్చిలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో ఎండ ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. ఈ దెబ్బకు రోజువారి కూలీలు, రైతులు, ఉపాధి కూలీలు చిన్న పిల్లలు, వృద్దులు, రోగులు ఇబ్బందిపడుతున్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎండలో తిరగకపోవడం మంచిది. టోపీలు, గొడుగులు, కూలింగ్ అద్దాలు వాడాలి.. అంతేకాదు కాటన్ దుస్తుల్ని ధరించాలి. ప్రతి ఒక్కరికి రోజుకు 3నుంచి 4లీటర్ల మంచినీరు తాగాలి, నిమ్మరసం, పండ్లరసం, కొబ్బరిబొండాం, పుచ్చకాయలు తీసుకోవాలి. చిన్నపిల్లలు, వృద్దులు, స్థూలకాయులు, గర్భిణీ స్త్రీలు, గుండె జబ్బు వ్యాధిగ్రస్తులు, క్రీడాకారులు, అతిమూత్ర వ్యాధితో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలి. దోసకాయలు, ద్రాక్ష పండ్లు, నిమ్మరసం, పండ్లరసం తీసుకోవాలి. మధ్యాహ్నం సమయంలో పిల్లలు, వృద్దులు బయటకు వెళ్లకపోవడం మంచిది. తాజా కూరగాయలు, ఆకుకూరలు, రాగి అంబలి, జొన్న అంబలి తీసుకుంటే మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఈ మేరకు శాసనమండలిలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటన చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏకంగా 1200 మంది కన్సల్టెంట్లను నియమించారని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.4 లక్షలు, రూ.5 లక్షలు జీతాలు చెల్లించే విధానానికి పూర్తిగా స్వస్తి పలికామన్నారు. 'ప్రభుత్వం దగ్గర 4,337 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.. దీనిపై మా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది. ఈ దరఖాస్తుల్లో విద్య, వైద్యవిధాన పరిషత్తు ఉద్యోగులకు సంబంధించినవి అడ్వకేట్ జనరల్ అభిప్రాయానికి పంపాం. మిగతా ఫైల్స్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఎయిడెడ్ కాలేజీలో అన్‌ఎయిడెడ్ ఉద్యోగులున్నారనే దానిపై పరిశీలన చేయిస్తాం' అన్నారు.

వైఎస్సార్‌సీపీ సభ్యులు బడ్జెట్‌పై మాట్లాడటానికి సరకు లేక, సత్తా లేక ఏం మాట్లాడాలో తెలియక సభ నుంచి వాకౌట్ చేశారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సెటైర్లు పేల్చారు. 'వైఎస్సార్‌సీపీ సభ్యులు ఉదయం నుంచి వాకౌట్ చేయడానికి మూడుసార్లు ప్రయత్నించారు. చివరికి ఒక సాకు వెతుక్కొని సభ నుచి బయటికి వెళ్లిపోయారు. ఇప్పుడు వాకౌట్ పార్టీ.. చివరికి రాజకీయాల్లో డ్రాపౌట్ పార్టీగా మిగిలిపోతుంది' అన్నారు. మండలిలో ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో దానిపై చర్చించాలని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరు. అయితే ఇప్పటివరకు చర్చ జరగలేదని, క్లారిఫికేషన్ కావాలంటే అడగొచ్చని ఛైర్మన్ మోసేన్‌రాజు అన్నారు. ఈ విషయాన్ని యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్ వివరించగా.. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైఎస్సార్‌సీపీ సభ్యులు శాసనమండలి నుంచి వాకౌట్ చేశారు.

నెల్లూరు జిల్లాలో ధాన్యం సేకరణపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. 5 లక్షల గోతాలు అందుబాటులో ఉంచామని.. రైతుల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ప్రారంభించామన్నారు. 'నెల్లూరు జిల్లాలో ఇప్పటికే 46% వరి కోతలు పూర్తయ్యాయి.. ధాన్యం అమ్మాక 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ చేస్తున్నాము. ప్రతి మిల్లు దగ్గర ఒక రెవెన్యూ అధికారి ఉండేలా చూడాలని ఆదేశించాం. సంగం, కొవ్వూరు ప్రాంతాల్లో ధాన్యం సేకరణ ముమ్మరంగా ఉంది' అన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.



# ఏపీలో మరో కొత్త రైల్వే లైన్

**మంత్రి నారాయణ కీలక ప్రకటన**

**కేంద్రమే ఖర్చు భరిస్తుందన్నారు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతికి కనెక్టివిటీ కోసం రోడ్లు, రైలు ప్రాజెక్ట్‌లపై ఫోకస్ పెట్టింది. రాష్ట్ర రాజధాని అమరావతి మీదుగా ఎర్రుపాలెం- నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ రైలు మార్గం పనులు నాలుగేళ్లలో పూర్తి చేసేలా ప్లాన్ చేశారు. మొత్తం 56 కిలోమీటర్ల మేర నిర్మించే ఈ ప్రాజెక్టుకు రూ.2,545 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. అయితే అమరావతి రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం ఖర్చును కేంద్రమే భరిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ రైలు ప్రాజెక్టుకు అవసరమైన భూమి ఏ విధానంలో సేకరించాలనే దానిపై చర్చిస్తున్నామన్నారు. అమరావతికి రైల్వే ట్రాక్‌ను కేంద్ర ప్రభుత్వమే నిర్మాణం చేస్తుందని శాసనమండలిలో నారాయణ ప్రకటించారు. కాకపోతే ట్రాక్ ఏర్పాటుకు భూ సేకరణ రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి ఉంటుందన్నారు.

అమరావతి సెల్ఫ్ అసిస్టెంట్ ప్రాజెక్టుగా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు మంత్రి నారాయణ. 'ప్రజలు చెల్లించిన పన్నుల్లో పైసా కూడా అమరావతికి ఖర్చు చేయొద్దని సీఎం ఆదేశించారు. అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రూ.15 వేల కోట్లు రుణం ఇస్తున్నాయి. ఈ నిధుల్లో గ్రాంటు ఎంత? రుణం ఎంత అనే దానిపై కేంద్రంతో మాట్లాడుతున్నాం. మొత్తం 31 వేల కోట్లు అమరావతి నిర్మాణానికి వివిధ రూపాల్లో సమీకరిస్తున్నాం. బ్యాంకుల నుంచి రుణం విడుదల జాప్యం అయ్యే అవకాశం ఉన్నందున బడ్జెట్‌లో కేటాయించిన రూ.6 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. రుణం వచ్చిన తర్వాత ఈ మొత్తాన్ని బడ్జెట్‌కు జమ చేస్తాం. విజయవాడ మెట్రో రైలు మొదటి దశ్బ38.40 కిలోమీటర్ళు డీపీఆర్‌ను కేంద్రం ఆమోదానికి పంపాం. మొత్తం రెండు దశలతో 66.20 కిలోమీటర్లు నిర్మించనున్నాం. ఈ ప్రాజెక్టును 4 నుంచి 5 ఏళ్లలో పూర్తి చేస్తాము' అన్నారు.

మరోవైపు అమరావతిలో రూ.40,316 కోట్ల వ్యయంతో పనులకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా.. 'ఇ-13 రోడ్డును రూ.834.46 కోట్ల వ్యయంతో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితోను, ఇ-15 రోడ్డును రూ.307.59 కోట్ల వ్యయంతో పాత జాతీయ రహదారితో అనుసంధానించే పనులు కూడా ఉన్నాయి. రాజధానిలో అమరావతి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, హడ్కో వంటి సంస్థల నుంచి తీసుకుంటున్న నిధులతో రూ.15,095.02 కోట్ల వ్యయంతో చేపట్టే 37 ప్యాకేజీల పనులకు' అనుమతిస్తున్నట్లు తెలిపారు. 'సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో టెండర్లు పిలిచిన రూ.22,607.11 కోట్ల విలువైన 22 పనులకు ఎల్1గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ అవార్డ్ (ఎల్ఓఏ) జారీకి అనుమతి. రూ.1472.50 కోట్ల వ్యయంతో విద్యుత్ సరఫరా లైన్ల రీరూటింగ్ పనులు చేపట్టేందుకు అనుమతులు జారీ చేసింది. ఈ పనులన్నిటికీ ఇటీవల మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపారు' అని ప్రకటించారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రభు దేవా..

**సెల్ఫీల కోసం ఎగబడ్డ భక్తులు**



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ ), దర్శకుడు ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రభుదేవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఆలయం వెలుపల ప్రభు దేవాను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సంగెం, 19 మార్చి (క్రాంతిన్యూస్): తెలంగాణ అసెంబ్లీలో మంగళవారం ఒకే రోజు రాజీవ్ యువ కిరణాలు, బీసీ రిజర్వేషన్ 42% పెంపు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించటంతో సంగెం మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలతో పాటు, పేదలకు అండగా కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్లు అచ్చ నాగరాజు, నరసింహ నాయక్, ఆగపాటి రాజు, ఇండ్ల రవి, కందగట్ల నరహరి, సంధ్యా రాణి, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

బెల్లంపల్లి, మార్చి 19, (క్రాంతిన్యూస్): భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య చేసుకున్న ఘటన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం చిత్తపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.



నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం చిత్తపూర్ గ్రామానికి చెందిన మగ్గిడి రాజ్ కుమార్ కు 2018లో వివాహం అయిందని, పెళ్లయినప్పటినుంచి మద్యానికి బానిసై రోజు భార్యతో గొడవ పడేవాడని వివరించారు. ఇద్దరు పిల్లలు కలిగిన కుడా తన తీరు మార్చుకోక పోవడంతో భార్య లావణ్య అలిగి పుట్టింటికి వెళ్లేదని, తర్వాత మళ్ళీ బతిమిలాడి భార్యను కాపురానికి తీసుకు వచ్చేవాడని తెలిపారు. ఈనెల 14న మళ్ళీ తాగొచ్చి గొడవ పడితే భార్య పిల్లలను తీసుకొని మళ్ళీ పుట్టింటికి వెళ్ళింది. భార్య పుట్టింటికి వెళ్లిన అనంతరం రాజ్ కుమార్ విపరీతంగా మద్యం సేవించేవాడని, అదే మద్యం మత్తులో మంగళవారం గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడని ఎస్సై వివరించారు. మృతుని తల్లి బాలక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం లభించింది- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

ఖమ్మం,19 మార్చి (క్రాంతిన్యూస్): ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.

దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు.

జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు.




మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు.అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.

విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు.

దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు.

వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు.




జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వనజ,ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్,పి.దినేష్,

డాక్టర్ కె.రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎం హాస్పిటల్ పరిస్థితులపై సరైన వసతులు కల్పించాలని బిజెపి ఆధ్వర్యంలో మహా ధర్నా

### -తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన పరిస్థితులు మారని ఎంజిఎం.

వరంగల్19 మార్చి( క్రాంతిన్యూస్)వరంగల్ జిల్లా వరంగల్ ఎంజిఎం హాస్పటల్ పరిస్థితులపై భారతీయజనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

ఎంజిఎం పై బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు అడుగడునా వివక్ష,ఏమాత్రం పట్టింపులేని ఉమ్మడిజిల్లా మంత్రులు కొండా సురేఖ,సీతక్క స్థానిక శాసన సభ్యులు,వరంగల్ జిల్లాలో ఉండడం దురదృష్టకరమని ఎద్దేవచేశారు.బిజెపివరంగల్ ప్రధానడిమాండ్స్ అడిషనల్ డిఎంఈ పోస్టుని భర్తీచేసి, రెగ్యులర్ సూపరింటెండెంట్ ను నియమించాలి.ప్రదీప్ రావు తెలిపారు.ఆర్ఎంఓ లను వెంటనే నియమించాలి హెచ్ఓడిలు24 గంటలు అందుబాటులో ఉండాలి.స్టాఫ్ నర్సింగ్ లను నియమించాలి.

ఏఎంసి100 పడకలు, ఆర్ఐసియు లో100 పడకలు వెంటనే చేయాలి.ఇన్ పేషెంట్లో వచ్చినరోగులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలి.అన్నిరకాల మెడిసిన్ తక్షణమే రోగులకు అందుబాటులోకి తీసుకురావాలి.మెడికల్ కళాశాలలో380 పోస్టులకు కాను280 ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలి. అన్నారు.అటనామి ఫ్యాకల్టీ వెంటనేనియమించాలి.







### సరిగా విధులు నిర్వహించని వైద్యులపై చర్యలుతీసుకోవాలి

కార్డియాలజీ విభాగం అందుబాటులోకి తీసుకురావాలి. 2డి ఇసిఓ పరీక్షలను వెంటనే నిర్వర్తించాలి.సి సిటి - ఎంజోగ్రామ్, ఆక్సిజన్ ప్లాంట్ యంత్రాలను వెంటనే మరమ్మతులు చేయించాలి. పెచ్చులుగా ఉడిపడుతున్న బిల్డింగ్ ను, మరుగ ుదొడ్లకు మరమ్మతులుచేయాలి.అంతర్గత రోడ్లనునిర్మించాలి.ఎక్కడ పడితే అక్కడ బయో వ్యర్థాలను పడేయకుండా చర్యలు తీసుకోవాలి. .డబ్బుల కోసం రోగులను పీక్కుతింటున్న కొంతమంది సిబ్బందికి కౌన్సెలింగ్, అవగాహన తరగతులు నిర్వహించాలని సూచనలు ఇచ్చారు .ఎమర్జన్సీ సేవలను మెడిసిన్ లను 24 గంటలూ అందుబాటులోకి తీసకురావాలి.స్టాఫ్ క్వార్టర్స్, మెడికల్ విద్యార్థులకు సరిపడా హాస్టల్ భవనాని నిర్మించాలి.రోగుల బంధువులు కూర్చోడానికి, త్రాగడానికి,తగుసదుపాయాలు కల్పించాలని తెలిపారు. పోస్టుమార్టం గదులలోని ఏసీలు మరమ్మతులు చేయాలి, కరోనా సమయంలో కేంద్రప్రభుత్వం నరేంద్రమోడీ గ ఇచ్చిన వెంటిలేటర్ల సంఖ్య ఎంత? ఇప్పుడు ఎన్ని ఉన్నాయో సమాధానం చెప్పాలి.ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ మేయర్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాజీ శాసనసభ్యులు ధర్మారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్, డాక్టర్ వన్నాల వెంకటరమణ,కుసుమ సతీష్, రత్నం సతీష్ బిజెపి సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, సముద్రాల పరమేశ్వర్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర ను కలిసిన వరంగల్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లెమెంట్



వరంగల్: 19 మార్చి (క్రాంతిన్యూస్): ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వంలో 30 ఏళ్లుగా మాదిగల బలిదానాలు, ఉద్యమకారుల రక్తం, చెమట ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని క్లెమెంట్ తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీకి, ఇతర రాజకీయ పార్టీలకు ఎంఆర్పిఎస్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## హనుమకొండ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోఅమరులకు నివాళులు, మహాజననేత పద్మశ్రీ కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

-గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు.హనుమకొండ.

హనుమకొండ 19 మార్చి(క్రాంతిన్యూస్) హనుమకొండ జిల్లా అంబేద్కర్ కూడలిలో ఎస్సీలవర్గీకరణ బిల్లు అసెంబ్లీలోఆమోదం పొందిన సందర్భంగా వర్గీకరణ పోరాటంలో తమప్రాణాలను సైతం జాతికోసం అంకితం ఇచ్చిన మాదిగ అమరవీరులకు ఘన నివాళు లు అర్పించడం జరిగింది. వర్గీకరణ కోసం జీవితాన్ని త్యాగంచేసి మాదిగలకు విజయం అందించిన మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.

ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయనేతలు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, క్షీరాభిషేకం చేశారు. అమరవీరుల త్యాగాల గురించి,మందకృష్ణ మాదిగ పోరాటం ఆయన చేసిన సేవల గూర్చి మాట్లాడడంజరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ , బీసీ బిల్లులు అసెంబ్లీ చరిత్రలో ప్రతిష్టాత్మకం సీఎం, చిత్ర పటానికి పాలాభిషేకం

చిన్నశంకరంపేట 19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, బీసీ లకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిష్టాత్మకమైన దని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఉష నగర్ మురళి, డప్పు నర్సింలు అన్నారు. మండల కేంద్రమైన చిన్న శంకరం పేటలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టి , బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం హర్షనీయమని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకి ప్రాతినిధ్యం వహించిన మంత్రి దామోదర రాజనరసింహ కృషి ఫలితం దేశం లోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య, డప్పు నర్సింలు, శంకర్, కాడిగల శంకర్, మద్దూరి కృష్ణ, రామస్వామి నీలి రాములు డప్పు నర్సింలు , జనార్ధన్, దుర్గపతి, విజయ్ కుమార్ సుధాకర్ మధు,మాజీ వార్డ్ మెంబర్ కర్ర సత్తయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థినులకు కంటి పరీక్షలు



ఇనుగుర్తి,19 మార్చి (క్రాంతిన్యూస్): మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో రాష్ట్రీయ బాల స్వస్త్య ఆధ్వర్యంలో బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలలో విద్యార్థినులకు కంటి పరీక్షలను నిర్వహించి,దృష్టిలోపం ఉన్న విద్యార్థినులను గుర్తించి కళ్ళజోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్, కే. శివరాం,డి. సుభాషిని, కృష్ణకుమారి, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 23న సిద్దిపేట లో జాబ్ మేళా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట 19 మార్చ్ (క్రాంతిన్యూస్): సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతులు, మహిళల కోసం ఈ నెల 23వ తేదీ ఆదివారం రోజున సిద్దిపేట విపంచి కళా నిలయం లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గం లోని మహిళల కోసం హైదరాబాద్ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ' క్యూస్ విన్నింగ్ టుగేధర్' వారి సౌజన్యం తో సిద్దిపేట లో నిర్వస్తున్నట్లు చెప్పారు.. 18 సం. వయస్సు పై బడిన మహిళలు, అర్హత 10జ్గ ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు.. ఈ జాబ్ మేళా లో సెలక్షన్ అయిన మహిళలకు 15 రోజల పాటు ట్రైనింగ్ ఇచ్చి జాబ్ లో తీసుకుంటారని చెప్పారు.. కావున సిద్దిపేట నియోజకవర్గ పరిసరా ప్రాంతం లోని నిరుద్యోగ యువతులు, మహిళలు లు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు..

## మడూర్ లో బయటపడ్డ వెయ్యేల నాటి శిల్పాలు.



చిన్నశంకరంపేట 19 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): చిన్న శంకరంపేట మండలం మండూరు శివాలయం వద్ద అద్భుతంగా చెక్కిన రాష్ట్రకూట, కళ్యాణి చాళుక్య, కాకతీయ శిల్పాలు లభించాయని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు బుర్ర సంతోష్ బుధవారం తెలిపారు.కళ్యాణి చాళుక్య ఆభరణాలతో చెక్కిన యోగశయనమూర్తి, విగ్రహం యోగముద్రలో శేషతల్పంపై పడుకుని ఉన్న విష్ణుమూర్తిని, లక్ష్మి దేవిశిల్పం ద్వారా పాలకులు, అష్ట భుజ విష్ణ విగ్రహాలు ఉన్నాయి.

## సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు : మాజీ ఎం.పీ నామ.



ఖమ్మం 19 మార్చి (క్రాంతిన్యూస్): తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కు మాజీ ఎం.పీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.

# ఎండలకి ఫ్రిజ్ నీరు బదులు కుండనీటితో కలిగే లాభాలు



హెల్త్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): టెక్నాలజీ పెరుగుతున్న కూడా కొంతమంది పాతకాలం పద్ధతులనే వాడుతున్నారు. అలాంటి వాటిలో ఒకటే మట్టి కుండ. ఫ్రిజ్‌లో అంతగా చల్లగా ఉండవు. కానీ, ఈ నీరు తాగితే ఉన్నంత తృప్తి ఫ్రిజ్ నీరు తాగితే రాదు. దీనిని తాగడం వల్ల జీవక్రియ, జీర్ణక్రియ పుష్కలంగా పెరుగుతుంది. మట్టిలో ఖనిజాలు నీటిలో పోషకాలను నింపుతాయి. ఇవి జీర్ణక్రియకి సాయపడతాయి. ఆహారం నుండి పోషకాలను గ్రహించేందుకు హెల్ప్ చేస్తాయి. మట్టి కుండలో నీరు తాగడం పురాతన సంప్రదాయం. దీని వల్ల ఎన్నో ఎన్నెన్నో లాభాలు కూడా ఉన్నాయి. నీటిని సహజంగానే చల్లగా ఉంచి నీటి రుచిని పెంచి ఆరోగ్యాన్ని అందించడం వరకూ మట్టి కుండలు అనేక రకాలుగా ఉపయోగపడతాయి. మట్టికుండల్ని ఎందుకు వాడాలి. వాడడం వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

## సహజంగా చల్లగా

మట్టికుండని వాడితే సహజంగానే నీరు చల్లగా మారుతుంది. మట్టి కుండలు రంధ్రాల స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఇది నీరు నెమ్మదిగా గోడల గుండా వెళ్లి ఉపరితలంపై ఆవిరైపోయేలా చేస్తుంది. బాష్పీభవన శీతలీకరణ అని పిలిచే ఈ ప్రక్రియ కుండలోపల నీటిని ఆహ్లాదకరమైన చల్లని ఉష్ణోగ్రత వద్ద ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో. ఎక్కువగా చల్లగా ఉండి గొంతులో అసౌకర్యాన్ని కలిగించే ఫ్రిజ్ నీటిలా కాకుండా మట్టి కుండలోని నీరు సహజంగానే పరిపూర్ణమైన, రీఫ్రెషింగ్ టెంపరేచర్‌కి చల్లబడుతుంది.

### pH బ్యాలెన్స్‌గా

బంకమట్టి క్షార స్వభావాన్ని కలిగి ఉంటుంది. మట్టి కుండలో నీటిని నిల్వ చేసినప్పుడు అది మట్టిలోని ఖనిజాలతో సంకర్షణ చెందుతుంది. ఈ పరస్పర చర్య నీటి pH లెవల్స్‌ని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. బంకమట్టి యొక్క క్షార స్వభావం నీటిలోని ఆమ్లతని తటస్థీకరిస్తుంది. ఇది శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఆల్కలీన్ నీటిని తాగితే బాడీలో pH లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. మెరుగైన జీవక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడతాయి.

## జీవక్రియ, జీర్ణక్రియ

మట్టి కుండలోని నీరి రుతాగితే జీవక్రియ, జీర్ణక్రియ గణనీయంగా పెరుగుతుంది. బంకమట్టిలోని ఖనిజాలు జీర్ణక్రియకి సాయపడే పోషకాలతో నీటిలో నింపుతాయి. ఆహారం నుండి పోషకాలను గ్రహించడంలో హెల్ప్ చేస్తాయి. ఇది మెరుగైన జీవక్రియ, మెరుగైన పేగు ఆరోగ్యానికి దారి తీస్తుంది. అంతేకాకుండా, చల్లని క్షార నీరు జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి సాయపడుతుంది. ఆమ్లత్వం, ఉబ్బరం తగ్గుతుంది.

## రుచి

మట్టికుండలోని నీరు మంచి రుచిని కలిగి ఉంటుంది. చాలా మంది ప్లాస్టిక్, ఇతర మెటల్‌లో ఉంచిన నీటిని ఇష్టపడతారు. కానీ, మట్టి కుండలో జరిగే సహజ వడపోత కారణంగా మలినాలు తొలగిపోతాయి. నీటికి తేలికపాటి మట్టి రుచి వస్తుంది. ఇది తాగే నీటిని మరింత రుచిగా చేసి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి.

## పర్యావరణానికి మంచిది

నీటిని నిల్వ చేయడానికి మట్టి కుండని వాడడం చాలా మంచిది. ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర మెటల్స్ కాకుండా మట్టి కుండలు పర్యావరణానికి హాని కలిగించని సహజమైన బయోడిగ్రేడబుల్ పదార్థాలతో తయారుచేయబడతాయి. మట్టి కుండని ఎంచుకుంటే ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిళ్ల తయారీ, పారవేయడంతో సంబంధం ఉన్న పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి హెల్ప్ అవుతుంది. అదనంగా, మట్టి కుండలను వాడడం వల్ల కుండలు చేసే చేతి వృత్తుల వారికి హెల్ప్ చేసిన వారవుతాం.

### కెమికల్ ఫ్రీ

మట్టి కుండల్లో నీటిని నిల్వ చేయడం రసాయన రహితంగా ఉంటాయి. ప్లాస్టిక్ కంటైనర్స్ నీటిలోకి రసాయనాలు విడుదలవుతాయి. ముఖ్యంగా ఎండలో ఉన్నప్పుడు రోజులు గడిచేకొద్దీ ఈ నీటిని తీసుకుంటే ఆరోగ్య సమస్యలొస్తాయి. దీనికి బదులు మట్టి కుండలో నీరు తాగడం చాలా మంచిది.

## డీటాక్స్

మట్టి కుండ సహజ వడపోతగా పనిచేస్తుంది. నీటిలోని మలినాలని, టాక్సిన్స్‌ని దూరం చేస్తుంది. ఈ సహజ డీటాక్సీఫికేషన్ మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని తాగడానికి సురక్షితంగా ఉందని నిర్ధారిస్తుంది. ఈ నీటిని రెగ్యులర్‌గా తాగితే కలుషితాలను తగ్గించినవారవుతాం. దీంతో ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది కూడా. బరువు తగ్గడానికి ఇది బాగా హెల్ప్ చేస్తుంది.

# రోజు గుప్పెడు బ్లూబెర్రీలను తినండి.. ఆరోగ్యంగా ఉండండి..!



హెల్త్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): మనకు తినేందుకు ఆరోగ్యకరమైన ఆహారాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది అనారోగ్యాలను కలిగించే ఆహారాలనే తింటున్నారు. వీటితో రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో చాలా మంది స్నాక్స్ పేరిట చిరుతిళ్లను, బేకరీ ఆహారాలను, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. ఇలా ఎప్పుడో ఒకసారి తింటే ఫర్లేదు. కానీ కొందరికి మాత్రం రోజూ సాయంత్రం సమయంలో ఆయా ఆహారాలు ఉండాల్సిందే. ఇవన్నీ బరువును అధికంగా పెంచుతాయి. కొవ్వు పెరిగేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ వస్తుంది. దీర్ఘకాలంలో లివర్‌లో కొవ్వు కూడా పెరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య రావడంతోపాటు గుండె పోటు కూడా వస్తుంది. కనుక సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలి. ఈ జాబితా గురించి చెబితే బ్లూ బెర్రీలు ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు.

### అధిక బరువు తగ్గుతారు..

బ్లూ బెర్రీలు మనకు అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లతోపాటు పండ్ల దుకాణాల్లోనూ కనిపిస్తుంటాయి. వీటిని డ్రై ఫ్రూట్స్‌గా మార్చి కూడా విక్రయిస్తున్నారు. అయితే బ్లూ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బ్లూ బెర్రీలను పోషకాలకు నెలవుగా చెబుతారు. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. క్యాలరీలు కూడా చాలా తక్కువగానే ఉంటాయి. ఒక కప్పు బ్లూ బెర్రీలను తింటే 80 క్యాలరీలు లభిస్తాయి. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

### కండరాల నొప్పులకు..

బ్లూ బెర్రీలను తినడం వల్ల కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు పని ముగించాక బ్లూ బెర్రీలను తింటే కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాలు యాక్టివ్‌గా మారుతాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మళ్లీ పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. బ్లూ బెర్రీల్లో ఉండే మెగ్నిషియం కండరాల వాపులను తగ్గిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బ్లూబెర్రీలను తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి వాపులను తగ్గించడంతోపాటు ఆక్సీకరణ ఒత్తిడిని కంట్రోల్ చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.


### మెదడు పనితనానికి..

బ్లూ బెర్రీలలో పాలిఫినాల్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య దూరమవుతుంది. బ్లూబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇవి వాపులను, ఒత్తిడిని తగ్గిస్తాయి. గుండె పోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బ్లూబెర్రీలను తింటే కంటి ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఉండే యాంథో సయనిన్స్ కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు పెరిగేలా చేస్తాయి. కళ్లలో ఉండే రెటీనా సంరక్షించబడుతుంది. బ్లూబెర్రీలను తింటే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# పుదీనా రసంలో యాలకుల పొడి తాగితే కలిగే ప్రయోజనాలు

హెల్త్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): పుదీనా ఆకులు. వీటిని వంటకాల్లో విరివిగా వాడుతుంటాము. ఈ పుదీనా వంటకాల రుచికి మాత్రమే కాదు, మరిన్ని అద్భుతమైన ప్రయోజనాలను కలిగి వుంది. పుదీనా పచ్చడి తింటే జీర్ణశక్తి లేనివారికి మంచి శక్తినిస్తుంది.నీడలో ఆరబెట్టిన పచ్చిపుదినా ఆకులు బాగా ఎండించి మెత్తగా నూరి ఆ చూర్ణానికి నీటిని కలిపి కేశాలు రాలినచోట రాస్తే తిరిగి మొలుస్తాయి.ఎండిన పుదీనా ఆకులను దుస్తుల మధ్య పెడితే వస్త్రాల మధ్యకి పురుగులు చేరవు.పుదీనా ఆకు కషాయంలా కాచి, దానిని గోరువెచ్చటి నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మ రోగాలు అదుపులోకి వస్తాయి. పొట్ట ఉబ్బరం తగ్గేందుకు రెండు చెంచాల పుదీనా ఆకురసంలో యాలకుల పొడి మూడు చిటికెలు కలిపి రెండుపూటలా సేవిస్తే సరిపోతుంది.పుదీనా ఆకులను నలగ్గొట్టి గుడ్డలో చుట్టి వాసన చూస్తుంటే జలుబు తగ్గుతుంది.నరాల బలహీనతతో బాధపడేవారు పుదీనా తైలాన్ని మర్దనం చేస్తుంటే ఫలితం వుంటుంది.





# క్రీడలు

epaper.krtvnews.com



# శ్రీకాంత్ శుభారంభం




స్పోర్ట్స్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ):స్విస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రపంచ మాజీ నంబర్‌వన్, భారత అగ్రశ్రేణి ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 49వ ర్యాంకర్ శ్రీకాంత్ 23-21, 23-21తో భారత్‌కే చెందిన ప్రపంచ 28వ ర్యాంకర్ హెచ్ఎస్ ప్రణయ్‌ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు.

ఈ గెలుపుతో శ్రీకాంత్ ముఖాముఖి రికార్డులో 7-3తో ప్రణయ్‌పై ఆధిక్యంలోకి వెళ్లాడు. ప్రణయ్‌తో 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లోనూ గేమ్ పాయింట్లు కాపాడుకొని నెగ్గడం విశేషం. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్‌కే చెందిన క్వాలిఫయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ 21-5, 21-16తో మాగ్నస్ జొహాన్సన్ (డెన్మార్క్)పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు.

ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో భారత ప్లేయర్లు ఆయుశ్ శెట్టి 15-21, 19-21తో కెంటా నిషిమోటో (జపాన్) చేతిలో, కిరణ్ జార్జి 21-18, 17-21, 10-21తో రస్ముస్ గెమ్కె (డెన్మార్క్) చేతిలో ఓడిపోయారు.

### ఇషారాణి ముందంజ

మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత నంబర్‌వన్, ప్రపంచ మాజీ చాంపియన్ పీవీ సింధు 17-21, 19-21తో 39 నిమిషాల్లో ప్రపంచ 31వ ర్యాంకర్ జూలీ జేకబ్సన్ (డెన్మార్క్) చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. భారత్‌కే చెందిన ఇషారాణి బారువా, అనుపమ తొలి రౌండ్‌లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. క్వాలిఫయర్ ఇషారాణి 18-21, 21-17, 22-20తో భారత్‌కే చెందిన ఆకర్షి కశ్యప్‌పై, అనుపమ 21-14, 21-13తో అన్‌మోల్ ఖరబ్ (భారత్)పై గెలిచారు.

ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో మాళవిక బన్సోద్ (భారత్) 22-20, 14-21, 19-21తో మిచెల్లి లీ (కెనడా) చేతిలో, రక్షితశ్రీ (భారత్) 11-21, 17-21తో లినె క్రిస్టోఫర్సన్ (డెన్మార్క్) చేతిలో ఓడిపోయారు. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ (భారత్) ద్వయం 21-16, 21-17తో అలైన్ ముల్లర్-కెల్లీ బుటెన్ (నెదర్లాండ్స్) జంటపై విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.

# ‘గోల్’తో ఛెత్రి పునరాగమనం

స్పోర్ట్స్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): అంతర్జాతీయ ఫుట్‌బాల్ పునరాగమనంలో భారత జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి గోల్‌తో మెరిశాడు. ఫలితంగా 12 మ్యాచ్‌ల నుంచి విజయం లేకుండా సాగుతున్న భారత ఫుట్‌బాల్ జట్టు ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. బుధవారం జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో మాల్దీవులుపై నెగ్గింది. భారత్ తరఫున రాహుల్ (35వ నిమిషంలో), లిస్టన్ కొలాకో (66వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు.


గత ఏడాది జూన్‌లో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన 40 ఏళ్ల ఛెత్రి 77వ నిమిషంలో గోల్ చేసి జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచాడు. ఛెత్రి కెరీర్‌లో ఇది 95వ అంతర్జాతీయ గోల్. తన రిటైర్మెంట్ తర్వాత జాతీయ జట్టు పేలవ ప్రదర్శన కారణంగా ఛెత్రి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. 286 రోజుల అనంతరం ‘బ్లూ జెర్సీ’లో మైదానంలో అడుగు పెట్టాడు.

సునీల్‌కు ఇది 152వ మ్యాచ్ కాగా... 16 నెలల తర్వాత భారత జట్టు తొలి విజయం నమోదు చేసుకుంది. మొనొలో భారత ఫుట్‌బాల్ జట్టు హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జట్టుకు ఇదే మొదటి గెలుపు. భారత జట్టు చివరిసారిగా ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో భాగంగా 2023 నవంబర్ 16న కువైట్‌పై విజయం సాధించింది.



# ఐపీఎల్‌లో ‘సలైవా’కు అనుమతి!

స్పోర్ట్స్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): బంతిపై నునుపుదనం పెంచడం కోసం సలైవా (ఉమ్మి)ని వాడేందుకు అనుమతించాలంటూ ఇటీవల భారత పేసర్ మొహమ్మద్ షమీ విజ్ఞప్తి చేశాడు. సాధారణంగా ఉమ్మిని రుద్దడం వల్ల బంతి తన మెరుపును కోల్పోకుండా ఉండి రివర్స్ స్వింగ్‌కు సహకరిస్తుంది. ఎన్నో ఏళ్లుగా ఇది ఆటలో భాగంగానే ఉన్నా... కోవిడ్ వచ్చినప్పుడు దీనిపై ఐసీసీ నిషేధం విధించింది.




ఇప్పుడు ఆ ప్రమాదం లేదు కాబట్టి నిబంధన తొలగించాలంటూ బౌలర్లు కోరుతున్నారు. ఈ విషయంలో బీసీసీఐ తీవ్రంగా ఆలోచిస్తోంది. బ్యాటర్ల ఆధిపత్యం సాగే లీగ్‌లో కొంతైనా బౌలర్లకు ‘రివర్స్ స్వింగ్’ ప్రయోజనం కలగవచ్చు. కాబట్టి కెప్టెన్లందరూ అంగీకరిస్తే ఐపీఎల్‌లో ‘సలైవా’ వాడేందుకు బోర్డు అనుమతించే అవకాశం ఉంది. మరోవైపు గతంలోలాగే హైట్, ఆఫ్ సైడ్ వైడ్‌లను నిర్ణయించే విషయంలో డీఆర్ఎస్ కొనసాగనుంది.

# టీ20 ర్యాంకింగ్స్ టీమిండియా ప్లేయర్స్ హవా..

## టాప్-5లో ముగ్గురు మనోళ్లే..!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ ) బుధవారం టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టీమిండియా యువ సంచలన బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో రెండోస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ, ఆస్ట్రేలియా ప్లేయర్ మార్కస్ స్టోయినిస్ రెండు, మూడోస్థానాల్లో ఉన్నారు.




టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ, టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. 856 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్) 815 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 829, తిలక్ వర్మ 804, సూర్యకుమార్ ఖాతాల్లో 739 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో వెస్టిండీస్‌కు చెందిన అకిల్ హుస్సేన్ 707 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి 706 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ 705 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. వానిందు హసరంగా (శ్రీలంక) 700 పాయింట్లతో నాలుగు, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) 694 పాయింట్లతో ఐదోస్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ప్లేయర్ రవి బిష్ణోయ్ 674 పాయింట్లతో ఆరోస్థానంలో ఉన్నాడు.

లెఫ్టార్మ్ ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ 653 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్‌లో మ్యాచులేమీ ఆడకపోవడంతో స్థానాలు మారలేదు. పాకిస్తాన్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0 ఆధిక్యంలో ఉన్నది. ఈ సిరీస్‌లో రాణించిన టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్‌తో పాటు బౌలర్ జాకబ్ డఫీకి ర్యాంకింగ్స్ మెరుగయ్యాయి. సీఫెర్ట్ 20 స్థానాలు మెరుగుపరుచుకొని 13వ ప్లేస్‌కు చేరుకున్నాడు. అలెన్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 18వ ర్యాంక్‌కు చేరశాడు. రెండు మ్యాచుల్లో ఆరు వికెట్లు తీసిన డఫీ కొరియర్‌లో తొలిసారిగా 12వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.

# తెలంగాణ మహిళా ఖోఖో కెప్టెన్‌గా రూప

స్పోర్ట్స్ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): ఢిల్లీలో జరుగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో టోర్నీలో పాల్గొనే తెలంగాణ మహిళా జట్టు కెప్టెన్‌గా రూప వ్యవహరించనుంది. ఈ విషయాన్ని నారాయణపేట జిల్లా కర్ని జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం వెంకటయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ని పాఠశాలలో ప్రస్తుతం ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రూప..ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న టోర్నీలో బరిలోకి దిగనుంది. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన రూప..కెప్టెన్‌గా ఎంపిక కావడంపై ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# బాలీవుడ్‌లో మరో చిత్రం?



మూవీ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ):వైవిధ్యమైన కథలు.. మెప్పించే పాత్రలతో సినీప్రియుల్ని అలరిస్తున్న అందాల తార కీర్తి సురేశ్.మరో హిందీ చిత్రంలో నటించనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. ఇటీవలే విడుదలైన 'బేబీ జాన్'తో బాలీవుడ్ ప్రేక్షకుల్ని మురిపించిన ఆమె.. హిందీలో రెండో ప్రాజెక్టుకు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. "కీర్తిని దృష్టిలో ఉంచుకొనే ఈ కథను సిద్ధం చేశారు దర్శకుడు. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చర్చలు చేస్తోంది చిత్రబృందం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ సినిమాతో తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయనుంది కీర్తి. త్వరలో దర్శకుడి వివరాల్ని వెల్లడించనున్నారు"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కీర్తి జాబితాలో 'అక్క', 'రివాల్వర్ రీటా' తదితర చిత్రాలున్నాయి.

# త్వరలోనే కొత్త ప్రాజెక్టు



మూవీ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): నిహారిక కొణిదెల సొంత నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నుంచి త్వరలోనే మరో చిత్రం ప్రారంభం కానుంది. విజయవంతమైన 'కమిటీ కుర్రోళ్ళు' తర్వాత ఆమె నిర్మిస్తున్న చిత్రమిది. మానస శర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ సంస్థలోనే రూపొందిన 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరి' సిరీస్‌కి క్రియేటివ్ డైరెక్టర్‌గా, 'బెంచ్ లైఫ్' సిరీస్‌కి డైరెక్టర్‌గా పనిచేశారు మానసశర్మ. ఈసారి ఆమె దర్శకత్వంలో పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుంది. నటీనటులు, ఇతర సాంకేతిక బృందం వివరాలపై త్వరలోనే స్పష్టత రానుంది.

# టీజర్ సిద్ధమవుతోందా?



మూవీ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): ప్రభాస్ కథానాయకుడిగా... మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది రాజాసాబ్' విడుదల ఎప్పుడనేది ఇంకా స్పష్టత లేదు. సెప్టెంబరులో కానీ, అక్టోబరులో కానీ విడుదలయ్యే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అయితే టీజర్‌ని మాత్రం వచ్చే నెలలోనే విడుదల చేస్తున్నారని, అందుకోసం చిత్రబృందం ఇప్పటికే పనులు మొదలు పెట్టిందని తెలిసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. సంజయ్‌దత్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

# కోరాపుట్‌కు కృతజ్ఞతలతో...



మూవీ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): మహేశ్‌బాబు- రాజమౌళి కలయికలో రూపొందుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' కీలక షెడ్యూల్ ముగిసింది. 15 రోజుల కిందటే చిత్రబృందం ఒడిశాలోని కొరాపుట్ జిల్లాకి వెళ్లింది. అక్కడ పలు ప్రదేశాల్లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించింది. ఈ షెడ్యూల్‌లో హీరో మహేశ్‌బాబు, కథానాయిక ప్రియాంక చోప్రా, కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్నారు. తాజాగా ఈ షెడ్యూల్ పూర్తి కావడంతో కొరాపుట్ ప్రజలకి కృతజ్ఞతలు తెలుపుతూ దర్శకుడు రాజమౌళి, కథానాయిక ప్రియాంక చోప్రా ఓ లేఖని అధికారులకి అందజేశారు. ఆ లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రపంచాన్ని చుట్టే ఓ సాహసికుడి కథగా తెరకెక్కిస్తున్నారు రాజమౌళి. కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# టాక్సిక్... ఓ అనుభవం

మూవీ న్యూస్,19 మార్చి (క్రాంతిన్యూస్ ): కన్నడ స్టార్ యశ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' కోసం పలువురు విదేశీ నటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. కన్నడతోపాటు, ఆంగ్లంలోనూ రూపొందుతున్న ఈ చిత్రానికి గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. వెంకట్ కె.నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హాలీవుడ్ నిపుణుడు జె.జె.పెర్రీ యాక్షన్ ఘట్టాల్ని సమకూరుస్తున్నారు. ఈ సినిమాకి పనిచేయడం ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన ఇటీవలే సామాజిక మాధ్యమాల ద్వారా తన అనుభవాల్ని పంచుకున్నారు. అమెరికన్ నటుడు కైల్ పాల్ కూడా చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈ సినిమా ప్రయాణం నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే గొప్ప అనుభవం" అంటూ ఓ భావోద్వేగ సన్నివేశాల్లో నటించడంపై ఎదురైన సవాళ్లని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. పలు భారతీయ భాషలతోపాటు, విదేశీ భాషల్లోనూ ప్రేక్షకుల ముందుకు రానున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. 'కె.జి.ఎఫ్' వరుస సినిమాల తర్వాత యశ్ నటిస్తున్న చిత్రం కావడంతో భారీ అంచనాలున్నాయి.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com